
# మమత

వీరభద్రరావు పమ్మి



ఆఫీసుకి రాగానే తెలిసింది.

మా ఆఫీసరు ట్రాన్స్‌ఫర్ అయితే సంతోషించే వాళ్ళలో మొదటి వాణ్ణే నేనే.

ఫేర్‌వెల్ పార్టీకూడా ఈ వేళే ముగించాలి.

బ్రతికాను—బాంక్ పాస్‌బుక్ డెస్క్ లోనే ఉంది.

బాంక్ మూయడానికింకో పదిహేను నిమిషాల వ్యవధి ఉంది.

గబగబా నడిచాను. విత్‌డ్రాయల్ ఫారంతో పాస్‌బుక్‌ని ఇచ్చి టోకెన్ పుచ్చుకున్నాను.

ఆఫీసుకూ, నాకూ జరిగిన ఉదంతాల ఆలోచనలతో అలానే కూర్చున్నాను.

నా టోకెన్ నంబరు పెద్దగా వినపడింది.

క్యాష్‌కౌంటరు దగ్గర కెళ్ళాను. టోకెన్ అర్పించాను.

పాస్‌బుక్‌ని నా వైపు నెట్టిన ఆ సున్నితమైన వేళ్ళు కరెన్సీని మధురంగా పలకరిస్తున్నాయి.

అవి లేతబెండకాయలా... లేడీస్ ఫింగర్సా?!

తల ఎత్తకుండా ఎలా ఉండగలను?

ఆమె... ఊహూ... ఆ అమ్మాయి!

మా మధ్య గాజుతెర.

మా కళ్ళు ఓ అర్ధక్షణం మాత్రం మౌనంగా మాట్లాడుకున్నాయి. జవాబు చెప్పలేని నా కంటిపాపలే జాగ్రత్తగా... ఆ ఒంటిపేట గొలుసుమీదుగా... మట్టిగాజులైనా లేని బంగారపు వన్నె చేతుల మీదుగా జారి కౌంటర్‌లోగుండా బయటికి వచ్చాయి.

క్యాష్ చూసుకోకుండానే కదిలాను. ఓడిపోవడం ఇష్టం లేక వెనక్కి తిరిగి చూడలేదు.

ఆఫీసరుగారు ట్రాన్స్‌ఫర్ అయిన క్షణాలు ఎంత అదృష్టాన్ని తెచ్చి పెడుతున్నాయి!

ఈ అమ్మాయి ఇక్కడికి ఎప్పుడు ట్రాన్స్‌ఫర్ అయింది? ఫ్రెష్ అపాయింట్‌మెంటేమో? !

అన్నట్టు ఈ రోజు శనివారం కదూ... ప్స్... సాయంత్రం బాంక్ ఉండదు.

• • •

గత ఆరు దివారాత్రాల ఆఫీసు ఘర్షణలకి ఆదివారం మధ్యవర్తి. క్రితం వారం జరిగిన సన్డే సర్కిల్‌లో నే (బ్రిటీష్ కఫేలో వేమా, శర్మ, మూర్తి బోరు కొట్టేందాకా కబుర్లు చెప్పుకుంటుంటే ఆదివారం ఇట్టే అయిపోతుంది). మా ట్రాన్స్‌ఫర్ అయిన ఆఫీసరు నాకు అపాలజీ చెపుతున్నట్టు కలవస్తే నవ్వుకుంటూ నిద్రపోయినట్టు జ్ఞాపకం.

ఇదుగో—ఈ రిమోట్ సిగ్నల్ పుణ్యమా అంటూ బాంక్ లోకి తొంగి చూడ్డం జరిగింది.

ఆ అమ్మాయి గుర్తుకు రాగానే ఆకుపచ్చదీపం వెలిగింది. గుర్తెట్టుకోవడానికి నే నింపాదిగా చూస్తేనా...

ఈ రోజు డిపాజిట్ విత్‌డ్రాయల్ చెయ్యాలి; చేశాను...

సన్నగా ఉంది. ఆ సౌందర్యం తనకి తెల్లచీర తప్పితే నప్పదంటూంది.

మునివేళ్ళతో సవరించబడుతున్న ముంగురులు మే మిప్పుడే స్నానం చేశామంటున్నాయి.

అవి నా చూపుల సెగలతో ఆరము అంటున్నాయి.

ఎక్కాలు రాని బ్రహ్మదేవుడు (వస్తే యాక్సిడెంట్లెలా అవుతాయి?) పని గట్టుకు దిద్దిన 18 అంకెలా ఉంది.

ి అందంగా ఉన్న ఆ అమ్మాయిని హితూ ఆ ఏజెంటు సేఫ్ డిపాజిట్ వేసి మరీ పోవడం లేదు కదా. . . చూపుని విత్‌డ్రా చేశాను. నంతా తనకి డిపాజిట్ చేశాను. సామాన్యమైన ఉద్యోగిని. నెలలో వచ్చే దేమీ లేకపోయినా, ఆ ండి ఉన్న డబ్బుతోనే వారానికి పార్లు విత్‌డ్రాయలు, రెండు డిపాజిటు తప్పడం లేదు.

ని నింపాదిగా చూసి ఇంటికి తప్ప నాకు నిద్ర రావడం లేదు. కళ్ళు రోజూ మాట్లాడు మానలేదు.

• •

విారంనాడు విత్‌డ్రా చేయడాని . కౌంటర్ వెలవెల బోయింది. డెలమీద గుండీలు లేని చొక్కా వికృతంగా నవ్వే ఉంగరాల నల్ల . . ఓ మీసాల కుబేరుడు. . . వేళ్ళు ముదిరిన ములక్కాడలు. కిన వేలికి వెడల్పాటి వెంకటేశ్వర ఉంగరం.

కరెన్సీని వేళ్ళతో కర, కర లాడిస్తూ అందించాడు. కాష్ నా చేతుల్లోకి వచ్చి హాయిగా ఫీలవుతున్నట్టు రెపరెపలాడింది.

మడతైనా పెట్టడానికి మనసొప్పింది కాదు.

వాడి కళ్ళు నా చూపుల్ని తరుము తున్నాయి. . .

ఐ డోంట్ కేర్. . . అప్పటికే నా చూపులు. . . అమ్మయ్య, ఫరవాలేదు. ట్రాన్స్‌ఫర్ కాలేదు. అసలు నే నిక్కడ ఉండగా రాదు.

అవునూ. . .అకౌంటెంట్ ముందర ఆ ఉన్న వాళ్ళెవరూ సేఫ్‌డిపాజిట్ వాల్ట్సులో సొమ్ము దాచుకోవడానికి వచ్చారో. . .

ఊహుఁ. . . కాదు. ఈ బంగారంతోనే మాట్లాడుతున్నారు. ఎక్కౌంటెంట్ అన్నింటికీ తల వంకించి అటు వాళ్ళ వేపూ, ఈ పాప వేపూ చూస్తాడేమిటి? నే నక్కణ్ణించి కదల్లేదు. కౌంటర్ కుబేర్రావుకి కనపడకుండా సోఫా వెనక నిలబడ్డాను.

తను చలి వేస్తున్నట్టు కొంగు కప్పుకుంటుందేమిటి?

వణుకుతున్నట్టుందేమిటి?

ముఖం పాలిపోతూం దేమిటి?

వాళ్ళేదో నవ్వుతున్నారు.

ఆ నెరిసిన తల పెద్దమనిషి పక్క నున్నావిడ వేపు ( పెళ్ళామే అయి ఉంటుంది ) చూసి, తన తల మీద చెయ్యేట్టి నిమురుతా డేమిటి?

ఆవిడ మెళ్ళో అంత బంగార ముం దేమిటి?

ఎకౌంటెంట్ లేచాడు. వాళ్ళూ లేచారు. తను వాళ్ళని సాగనంపటానికి కామోను బయటి దాకా వచ్చింది.

వినయంగా "ఉంటా నన్నట్టు" నమస్కరించింది.

ఆ వయసు మళ్ళిన వాళ్ళిద్దరూ పలకరింపుగా. . . సాదరంగా మరీ మరీ నవ్వి "మళ్ళీ కలుస్తా"మని వెళుతున్నారు. వాళ్ళకి కారుకూడా ఉంది.

కొంప తీసి ఈ బంగారాన్ని. . . వాళ్ళబ్బాయి పెళ్ళికి. . .

ఏమిటి, నా చెప్పులు జారుతున్నాయి! నా కాళ్ళకు చెమట పడుతూంది. నన్ను చూసి నవ్వినట్టు లేదు. చూస్తున్నట్టే లేదు. అంతా భ్రమ. . . కేవలం నాదే.

నన్ను చూడకపోతే మానె. . . వాణ్ణి పలకరించి మరీ లేపి పంపించింది.

నా కౌంటర్‌లోనే కూచుంది. దట్స్ గుడ్.

అడిగితే!

అమ్మో!

అంత అవసరమైతే తనే చెప్పదూ...

ఊహుఁ...తను ఒప్పుకుంటున్నట్టు లేదు. లేక అమ్మాయిల ... ఆ క్షణాలు... ఆలాటివేనా. . . మళ్ళీ రేపొస్తామగా. . .

• • •

అమ్మయ్య, బాంకు మూయడాని కిం కో పది నిమిషా లుంది.

ఆమాత్రం ఓపిక మూర్తికుంది. మూర్తి తన ముందుంటే శర్మ వచ్చినా లేవడు.

విత్‌డ్రాయల్లో నిన్నటి తారీఖు వేశాను. ఫారం చించేశాను. ఎంత?. . . ఆఁ సరిపోతుంది లేస్తురూ...! దట్సాల్. వెనక్కి తిప్పి బరబరా సంతకం కెలికేశాను. పాస్‌బుక్ ఇవ్వందే టోకెన్ ఇవ్వరు.


23% వడ్డీ గడించండి

ఐఓబివారి విశిష్టమైన

ద్వంద్వ పొదుపు పథకం

కోరిన దానిని ఎన్నుకోండి!

| డిపాజిట్ కాలం (మాసములలో) | | వడ్డీ% సాలుకు (సుమారుగా) |
|---|---|---|
| 181 | ... | 23 |
| 157 | ... | 20.5 |
| 121 | ... | 17 |

| డిపాజిట్ కాలం (మాసములలో) | | వడ్డీ% సాలుకు (సుమారుగా) |
|---|---|---|
| 85 | ... | 14.5 |
| 62 | ... | 13 |
| 37 | ... | 10.3 |

మీకు సమీపంలోగల ఐఓబి బ్రాంచితో సంప్రతించండి

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు

FDS IOB 2078 TEL A

మరిచిపోయి జేబులో పెట్టిన పాస్‌బుక్‌ని ఇచ్చేశాను. రోజా వచ్చే కస్టమర్స్ అన్నైనా తెలుసుకోరు.

అవునూ.. బాంక్‌ని ఉద్ధరించడానికా నే నొస్తూంది. కాదు. ఆ మౌన తపస్విని పలకరించడానికి తెల్ల పాంటూ, గళ్ళ షర్టూ వేసుకున్నాను. తలంటి పోసుకుని ఉన్నాను. జుత్తు కళ్ళద్దాల కడ్డం వస్తూంది.

ఈ రోజు నన్ను ఇంత తదేకంగా చూస్తుందేమిటి? ఓ ట్రయల్ కోసం నే నటు తిరిగాను.

ఉహూఁ... తను చూపు మరల్చలేదు.

అఫ్‌కోర్స్— నేను అందంగానే ఉంటా నంటాడు మూర్తి.

ట్రై చేస్తే ఇంకా అందంగా తయారవగల నంటాడు శర్మ.

మూర్తి,శర్మ వెయిట్ చేస్తుంటారు.

నా పిల్‌గ్రాయ ఇంకా పాస్ అయినట్టు లేదు.

నేను బ్లైండ్స్ పదేపదే చూసుకుంటు న్నట్టు గ్రహించింది. పక్క నున్నవన్నీ వదిలేసి నా కాష్ ఇస్తే బాగుండును.

మూర్తికి, శర్మకి బోరు కొడుతుం దేమో...

నా బర్త్‌డేకి ఆ మాత్రం వాళ్ళని టాక్స్ వెయ్యకపోతే ఎలా...

టోకెన్ నంబర్...

నాదేనని పరుగెత్తాను...

నాదే.

పలచని నవ్వు...మరీ పలచని కాగితాలు.

గబగబా జేబులో కుక్కాను.

ఆ బాంకికి వెనక మెట్లున్నాయి. ఆ మెట్లమీద వెళితే మూర్తి, శర్మా కూచున్న స్వర్గంలాంటి బార్ ఉంది.

గబగబా మెట్లెక్కి వెళుతుంటే... పిలిచినట్టుంది.

ఏమండీ... అమ్మాయి గొంతు.

నన్ను కాదు. నాకు తెలిసి, నాకింతే వాళ్ళెవరూ ఆ ప్రాంతానికి రారు.

ఏమండీ...

ఆగాను.

తను.

నన్ను బాగా తెలిసున్నట్టే...

నేను పట్టుబడ్డాను.


తల ఎత్తి చూశాను. నా కళ్ళ ఎదురుగానే అప్పుడే నియాన్ అక్షరాలు వెలుగుతున్నాయి.

"బార్... అండ్... రెస్టారెంట్."

గాయపడ్డ సిపాయిలా దిగుతున్నాను.

"మీ పాస్‌బుక్..." తల వంచుకుని అంది.

బుక్ ఇవ్వడాని కయినా తను ఇక్కడి కెందుకు రావాలి?




యాంత్రికంగా అందుకొని పాంట్ హిప్ పాకెట్ లోకి పెట్టాను.

ఓ అర్థక్షణం నన్ను విచిత్రంగా చూసింది. వెనుతిరిగింది. ఆ అయిదు మెట్లెక్కడానికి నే నలిసిపోయాను.

అవును. మూర్తి, శర్మ ఎదురు చూస్తున్నారు.

అఫ్‌కోర్స్—ఆర్డీ బర్మన్ సంగీతం వింటూ... అంతా రెడీగా ఉంది.

అన్యాయం చెయ్యకుండా అన్నారు. చేతుల్లోవి ఎత్తి పట్టుకుని. హాపీ బర్త్‌డే టుయూ...

జేబులో పాస్‌బుక్ గుచ్చుకుంటూంది. తీసి టేబుల్ మీద పెట్టాను.

మూర్తికీ, శర్మకీ అయిందాకా "చీర్స్" చెప్పలేకపోయాము.

• • •

ఆ తరవాత బాంక్‌కి వెళ్ళ బుద్ధి కాలేదు.

వెళ్ళక తప్పలేదు. మూర్తికి డబ్బు కావాలి.

ఆ వెళ్ళిన రోజు అప్పనంగా చూసింది. మరుక్షణంలో తల దించుకుంది. కళ్ళు కలపలేదు.

ఫీలవుతూంది. నా ఉనికిని అవగాహన చేసుకుంటూంది. నాకు నేనే సారీ చెప్పుకున్నాను. మరి అంతకంటే చెయ్యగలిగిందేమీ లేదు.

నేనూ తల ఎత్తలేదు.

పాస్‌బుక్ ఇవ్వబోయి ఆగి, బుక్ తెరిచి చూడ్డం గమనించాను.

బయటి కొచ్చి కాష్ లెక్కెట్టాను. పాస్‌బుక్‌లో పెట్టబోతుంటే... ఓ నీలంరంగు కాగితం... కింద పడకుండా జాగ్రత్తగా పట్టుకున్నాను.

ఉహూఁ ఇక్కడ చదవకూడదు.

చదువలిసిన చోటు వచ్చేటప్పటికి చాలా టైమ్ అయింది.

ఒకే ఒక వాక్యం...

"ప్లీజ్... దయచేసి మీరు తాగవద్దు..."

నా కాలర్ పట్టుకుని కుదిపినట్టయింది. నీలంరంగు కాగితం నేను వెలవెల పోయానని చెపుతూంది.

• • •

ఈ అలవాట్ని పోగొట్టలేను.

ఇలా ఆలోచిస్తూ కూర్చోలేను.

అనుమానం ఆ బాంక్‌కి తిరగలేను.

ఉత్తరం రాస్తే...

"శుక్రవారం సాయంత్రం పబ్లిక్ గార్డెన్‌లో బాలభవన్ వెనక నాలుగూ నలభై నుంచి నేను ఉంటాను. వస్తారు."

కాష్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా డెకోలాప్స్ మీద గోటితో ఉత్తరాన్ని మీటాను. కాష్‌లోనే పడింది. అది జాగ్రత్తగా తీసి దాచడం గమనించాను.

• • •

శుక్రవారం...

తెల్లపాంటూ, గళ్ళచొక్కా వేసుకుని ఉన్నాను, గడియారంలో నాలుగూనలభై.

కళ్ళు మూసుకున్నాను.

వచ్చింది, కబుర్లు చెప్పింది. మా వాళ్ళు మాట్లాడు కోవడమూ అయింది. ముహూర్తం దగ్గర కొచ్చింది.

రిసెప్షన్‌లో మూర్తి, శర్మ పాడారు.

షికార్లు, సినిమాలు... సుల్తాన్‌బజార్లో రోజూ ఊరికే బేరాలు... టాంక్‌బండ్ మీద వెన్నెలతో కబుర్లు... ప్రతి శనివారం సినిమా చూసి స్వాగత్‌లో భోజనం చేసి...

అఫ్‌కోర్స్... బాంక్‌లో ఓ శాలరీని సేవ్ చేస్తున్నాను.

కళ్ళు తెరిచాను.

అయిదూనలభై...

వచ్చి వెళ్ళిపోయిందేమో!

ఉహుఁ...

చేతిగుడ్డ జేబులో వేస్తుంటే తాళాలు తగలడం లేదు.

రూము తాళాలు ఆఫీసులో మరిచి పోయానా?

ఆఫీసుకి పరుగెత్తాను.

చౌకీదార్ విష్ చేసినందుకు జవాబు చెప్పకుండా మెట్లెక్కాను.

అక్కడ... నీట్‌గా ఉన్న ఆ నా టేబిల్ మీద ఓ కవరు...

వ్రాత అపరిచితం.

ఆత్రంగా తీశాను.

"కళ్ళతో మీ పరిచయం చేసుకున్న మాట ఒప్పుకుంటాను. వచ్చినప్పుడల్లా మాట్లాడాలని ఒప్పుకుంటాను. మీ రంటే ఇష్టమని ఒప్పుకుంటాను.

నాకు అత్యంత ప్రియమైన వ్యక్తి, నన్నెప్పుడూ అభిమానించే వ్యక్తి... అయిదేళ్ళ క్రిందట కామోసు తన బర్త్‌డే రోజు తెల్ల పాంటూ, గళ్ళ షర్టూ వేసుకుని బార్‌లో తన స్నేహితులతో ఒంటిగంట దాకా గడిపి మోటార్ సైకిల్ మీద తిరిగొస్తూ... ఇదే బాంక్ ముందర యాక్సిడెంట్‌లో చనిపోయాడు.

మిమ్మల్ని చూస్తే తను గుర్తొస్తాడు.

అందుకే... దయచేసి... తాగవద్దు...

ఆ వ్యక్తి... మా అన్నయ్య.

మీ...

—మమత." ★